వైఎస్సార్‌ సీపీ కమిటీల నియామకం

పలువురిని వరించిన పదవులు

బుట్టాయగూడెం: వైఎస్సార్‌ సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పోలవరం నియోజకవర్గంలోని 7 మండలాల్లో పార్టీ మండల అధ్యక్షులను నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి గురువారం సాయంత్రం నియామక ఉత్తర్వులు వెలువడ్డాయి. పార్టీ మండల అధ్యక్షులుగా అల్లూరి రత్నాజీ (బుట్టాయగూడెం), బుగ్గా మురళీ కృష్ణ (పోలవరం), తుమ్మలపల్లి గంగరాజు (కొయ్యలగూడెం), చందా ప్రసాద్‌ (జీలుగుమిల్లి), ఎస్‌వీకేపీహెచ్‌ రామభద్రరాజు (శ్రీనురాజు, టి.నర్సాపురం), తాండ్ర రాజేష్‌ (కుక్కునూరు), కేసగాని శ్రీనివాసగౌడ్‌ (వేలేరుపాడు) నియమితులయ్యారు.

జిల్లా కమిటీ :
వైఎస్సార్‌సీపీ జిల్లా వైస్‌ ప్రెసిడెంట్‌గా మంతెన సోమరాజు, అధికార ప్రతినిధిగా దాసరి విష్ణు, జనరల్‌ సెక్రటరీగా సయ్యద్‌ బాజీ, సంస్థాగత కార్యదర్శులుగా కొల్లూరి రాంబాబు, ఆరేటి సత్యనారాయణ, కార్యాచరణ కార్యదర్శులు గొడ్డాడి నాగేశ్వరరావు, బోదా శ్రీనివాసరెడ్డిలు నియమితులయ్యారు.

నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు :
వైఎస్సార్‌ సీపీ పోలవరం నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులుగా పలువురు నియమించారు. తోట జయబాబు (యువజన విభాగం), రావు మీనా (మహిళా విభాగం), కామినేని వెంకటేశ్వరరావు (రైతు విభాగం), సురెడ్డి నాగేశ్వరరావు (బీసీ సెల్‌), ఏలేటి చంద్రరావు (ఎస్సీ సెల్‌), సున్నం సురేష్‌ (ఎస్టీ సెల్‌), షేక్‌ బాజీ (మైనారిటీ సెల్‌), వీరవల్లి రవి చంద్రరావు (క్రిష్టియన్‌ మైనారిటీ సెల్‌), కోరం సుభాష్‌ (విద్యార్థి విభాగం), పి.శ్యామ్‌ కుమార్‌ (పంచాయతీ రాజ్‌), బొడ్డు శ్రీనివాసరావు (ఆర్‌టీఐ వింగ్‌), కట్టే ఉదయ్‌ కిరణ్‌ (వలంటీర్స్‌ విభాగం), కోలపూడి వసంతరావు (గ్రీవెన్స్‌ సెల్‌), మద్దు గోపాలకృష్ణ (వాణిజ్య విభాగం), ఈదుపల్లి వెంకట గణేష్‌ (వైఎస్సార్‌ టీయూసీ), మొడియం రామ తులసి (అంగన్‌వాడీ విభాగం), మద్దు రామ్‌ప్రసాద్‌ (లీగల్‌ సెల్‌), గాలి దుర్గారావు (కల్చరల్‌ వింగ్‌), మల్లెల నాగ ముక్తేశ్వరరావు (చంటి నాయుడు, సోషల్‌ మీడియా), బొట్ల కాశీ విశ్వనాథం (ఐటీ వింగ్‌), జొన్నకూడి పత్తయ్య (దివ్యాంగుల విభాగం), ఉందుర్తి శ్రీనివాస్‌ (డాక్టర్స్‌ వింగ్‌), కుమ్మరి నాగేంద్ర (టోని, పబ్లిసిటీ వింగ్‌), నోముల రంగారావు (ఇన్‌టలెక్చువల్‌ ఫారమ్‌), కంభంపాటి షణ్ముఖ సాయి (బూత్‌ కమిటీ)లు నియమితులయ్యారు.


పార్టీ జెండా వాడాలి.

నంది వాహనంపై ఊరేగిన శివయ్య

ద్వారకాతిరుమల: క్షేత్రపాలకునిగా విరాజిల్లుతోన్న భ్రమరాంబ మల్లేశ్వర స్వామివారి ఆలయంలో శివదేవునికి ఏకాదశ రుద్రాభిషేకం గురువారం నేత్రపర్వంగా నిర్వహించారు. మాసశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ వేడుక చేశారు. ముందుగా దేవస్థానం సిబ్బంది ఆలయాన్ని, పరిసరాలను సుగంధభరిత పుష్పమాలికలు, మామిడి తోరణాలు, అరటి బోదెలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ అర్చకులు, పండితులు గర్భాలయంలో కొలువైన శివదేవునికి వేద మంత్రోచ్ఛరణలతో రుద్రాభిషేకం చేసి, హారతులిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం గంగా, పార్వతీ సమేత శివదేవుడు నంది వాహనంపై క్షేత్ర పురవీధుల్లో ఊరేగారు.



నేటి నుంచి ఇంటర్వ్యూలు

లింగపాలెం: స్వయం ఉపాధి సోపానం 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బీసీ, కాపు, ఈబీసీ, వైశ్య, కమ్మ కులాల లబ్ధిదారులకు లింగపాలెం ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ బ్యాంక్‌ అధికారుల సమక్షంలో ఈనెల 28, 29, ఏప్రిల్‌ 2వ తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ కె.వాణి తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి లింగపాలెం కొత్తపల్లి, టీసీహెచ్‌ఆర్‌ పాలెం, సింగగూడెం, యడవల్లి గ్రామాల దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు.

జంగారెడ్డిగూడెంలో..
జంగారెడ్డిగూడెం: స్వయం ఉపాధి సోపానం పథకం దరఖాస్తుదారులకు ఈ నెల 29, ఏప్రిల్‌ 2, 3 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీఓ కేఆర్‌ఎస్‌ కృష్ణప్రసాద్‌ గురువారం తెలిపారు.

క్లుప్తంగా

రామాలయ అభివృద్ధి పనులు ప్రారంభం


తూర్పుపేట రామాలయంలో పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

కొయ్యలగూడెం: తూర్పుపేట రామాలయంలో అభివృద్ధి పనులు గురువారం ప్రారంభమయ్యాయి. రామాలయ కమిటీ పెద్దలు, గ్రామ దేవత చింతాలమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అభివృద్ధి పనులను పూజా విధానాలతో ప్రారంభించారు. రూ.6 లక్షల వ్యయంతో ఆలయానికి ఎదురుగా మండపం నిర్మిస్తున్నట్టు తెలిపారు. కాంక్రీట్‌ పనులు, టైల్స్‌ ఏర్పాటుకు దాతలు విరాళాలు సమర్పించారన్నారు. శ్రీరామనవమి నాటికి పూర్తిగా అభివృద్ధి పనులు పూర్తి చేసి నూతన మండపంలో ఉత్సవాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభించిన దృశ్యం

టి.నరసాపురం: స్థానిక మండల పరిషత్‌ ఆధ్వర్యంలో కార్యాలయ సమీపంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎంపీడీఓ జి.మణికుమారి గురువారం ప్రారంభించారు. ఎండల తీవ్రత తగ్గేవరకు చలివేంద్రాన్ని కొనసాగిస్తామని చెప్పారు. కార్యాలయం సిబ్బంది, స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రుణాల మంజూరుకు సహకరించండి

కొయ్యలగూడెం: అర్హులకు రుణాల మంజూరులో బ్యాంకర్లు సహకరించాలి ఎంపీడీఓ కె.కిరణ్‌కుమార్‌ కోరారు. గురువారం మండల పరిషత్‌ కార్యాలయంలో వివిధ బ్యాంకుల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. రుణాలు దరఖాస్తు గడువు పొడిగించినట్టు చెప్పారు. బీసీ, కాపు వర్గాల వారికి కార్పొరేషన్ల పరిధిలో రుణాలకు సంబంధించి ఇంటర్వ్యూల కార్యాచరణపై చర్చించారు.

సింగారమ్మ సేవలో మాజీ ఎమ్మెల్యే బాలరాజు


సింగారమ్మను దర్శించుకుంటున్న బాలరాజు

బుట్టాయగూడెం: మండలంలోని నూతిరామన్నపాలెం సమీపంలో నిర్మించిన సింగారమ్మ ఆలయాన్ని గురువారం ప్రారంభించారు. లక్ష్మీగణపతి హోమం, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ అన్నసమారాధన ఏర్పాటుచేశారు. అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధి బొర్రా నాగు, నడింపల్లి కిరణ్‌, బొందల రాజు, తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్‌ సర్వసభ్య సమావేశం

టి.నరసాపురం: స్థానిక మండల పరిషత్‌ సర్వసభ్య సమావేశం ఈ నెల 28న మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ మణికుమారి తెలిపారు. ఎంపీపీ దారబోయిన లక్ష్మి అధ్యక్షతన నిర్వహించే సమావేశంలో అభివృద్ధిపై శాఖల వారీగా సమీక్షిస్తామని, సభ్యులు, అధికారులంతా పాల్గొనాలని పేర్కొన్నారు.

బార్‌ అసోసియేషన్‌ కార్యవర్గం ఎన్నిక


కాకర్ల మాణిక్యాలరావు


పింగుల దేవిడ్‌ రాజు

చింతలపూడి : స్థానిక బార్‌ అసోసియేషన్‌ కార్యవర్గం గురువారం ఎన్నికయింది. అధ్యక్షుడిగా కాకర్ల మాణిక్యాలరావు, ఉపాధ్యక్షుడిగా వీరంకి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా పింగుల దేవిడ్‌ రాజు, కార్యదర్శిగా టీఎన్‌ ఫణిదీప్‌, కోశాధికారిగా సీహెచ్‌కే నాగార్జున, లైబ్రరీ కార్యదర్శిగా టోకూరి వెంకటేశు, గౌరవ అధ్యక్షుడిగా వి.సుందరావు ఎన్నికయ్యారు. ఎలక్షన్‌ ఆఫీసర్స్‌గా పట్నాల శ్రీనివాస్‌, సీహెచ్‌ కేశవ నాగార్జున వ్యవహరించారు.

నిత్యాన్నదానానికి విరాళం

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి దుగ్గిరాలకు చెందిన ఎ.విజయకుమార్‌ గురువారం రూ.1,00,116 విరాళంగా అందజేశారు. ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ కార్యాలయంలో విరాళం సొమ్మును జమ చేశారు. దాతకు ఆలయ సూపరింటెండెంట్‌ హయగ్రీవాచార్యులు విరాళం బాండ్‌ పత్రాన్ని అందించారు.

ఇఫ్తార్‌ విందులో తెల్లం బాలరాజు

కొయ్యలగూడెం: రంజాన్‌ వేళ సహర్‌, ఇఫ్తార్‌ల ఆచరణ మనిషి జీవన ప్రమాణాలను మెరుగుపరచి, క్రమశిక్షణతో కూడిన జీవన విధానానికి దోహదపడుతుందని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. గురువారం సాయంత్రం కొయ్యలగూడెం జామియా మస్జిద్‌ (పెద్ద మసీదు)లో వైఎస్సార్‌ సీపీ పోలవరం నియోజకవర్గ మైనార్టీ సెల్‌ కన్వీనర్‌ ఎస్‌కే బాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్‌ విందులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉపవాస దీక్షలు ముగించిన ముస్లింలకు ఆయన స్వయంగా విందు అందజేశారు. రంజాన్‌ మాసంలో ఉపవాస దీక్షలు ఆరోగ్యంతో పాటు ఆధ్యాత్మికతను నింపుతాయని బాలరాజు అన్నారు. 31న రంజాన్‌ సందర్భంగా ఆయన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తొలుత ముస్లిం మత పెద్దలతో కలిసి దువా ఆచరించారు. అనంతరం ముస్లిం మత పెద్దలు ఆయనను సత్కరించి, ఇమామ్‌ ఆశీర్వచనాలు అందజేశారు. పఠాన్‌ రియాజ్‌ ఖాన్‌, షేక్‌ జహంగీర్‌, సయ్యద్‌ రంజానీ, షేక్‌ గాలిబ్‌, షేక్‌ షరీఫ్‌, షేక్‌ ఫరీద్‌, షేక్‌ మగ్బుల్‌ తదితరులు పాల్గొన్నారు.


ముస్లింలకు ఇఫ్తార్‌ విందు ఇచ్చిన తెల్లం బాలరాజు

స్వర్ణవర్ణ పూర్ణకవచాలంకరణలో నూకాలమ్మ

జంగారెడ్డిగూడెం: స్థానిక నూకాలమ్మ 61వ వార్షిక ఉగాది జాతర మహోత్సవాల్లో భాగంగా మూడో రోజు గురువారం అమ్మవారు ఆలయ కమిటీ చైర్మన్‌ డాక్టర్‌ రాజాన సత్యనారాయణ (పండు), వెంకట రామలక్ష్మి దంపతులతో కూడిన ఆలయ కమిటీ సారథ్యంలో స్వర్ణవర్ణ పూర్ణకవచాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి అర్చకులు విశేష ద్రవ్యాలు, పంచామృతాలు, కుంభజలాలు, సప్తనదీజలాలతో అభిషేకాలు చేశారు. సాయంత్రం అమ్మవారు మాడ వీధుల్లో ఊరేగారు. అనంతరం అభయాంజనేయస్వామి భజన బృందం వారిచే కోలాటం నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి స్థానిక తాండ్ర పాపారాయుడు సెంటర్‌ రామాలయం నుంచి సింహ వాహన రథంపై నూకాలమ్మవారి గ్రామోత్సవం నిర్వహిస్తామని, భక్తులు పాల్గొనాలని ఆలయ కమిటీ చైర్మన్‌ రాజాన సత్యనారాయణ (పండు) తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు, నూకాంబిక సేవా బృందం సభ్యులు పాల్గొన్నారు.


నూకాలమ్మ వారిని పసుపుతో అభిషేకిస్తున్న దృశ్యం

ఉచిత మెగా వైద్య శిబిరాలు

జంగారెడ్డిగూడెం: స్థానిక ముత్యాలమ్మవారి పంచమ వార్షికోత్సవం సందర్భంగా మూడో రోజు గురువారం ఆలయ నిర్మాణకర్త బవిరిశెట్టి మురళీకృష్ణ, పద్మకుమారి దంపతుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించారు. కాన్సర్‌ వైద్య శిబిరాన్ని మున్సిపల్‌ చైర్మన్‌ బత్తిన నాగలక్ష్మి ప్రారంభించారు. మణిపాల్‌ సూపర్‌ స్పెషాలిటీ హాస్పిటల్‌ వైద్యులు రొమ్ము, గర్భాశయ ముఖద్వార కాన్సర్‌ స్క్రీనింగ్‌ పరీక్షలు నిర్వహించారు. స్థానిక సాయి దుర్గ మల్టీస్పెషాల్టీ హాస్పిటల్‌ వారిచే ఏర్పాటుచేసిన శిబిరాన్ని పట్టణ ప్రముఖులు రావూరి కృష్ణ ప్రారంభించారు. డాక్టర్‌ అత్తిలి పాసేశ్వరరావు ఆర్థోపెడిక్‌ సర్జన్‌ నేతృత్వంలో ఎముకలు, చిన్న పిల్లల వైద్యం, స్త్రీల, ప్రసూతి వైద్యంతో పాటు ఇతర జనరల్‌ వైద్య సేవలు అందించారు. మధుమేహం, ఈసీజీ పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. తొలుత ఆలయంలో అనంతశ్వరస్వామి, ముత్యాలమ్మవార్లకు 12 నదీజలాలతో అభిషేకం, సాయంత్రం దుర్గా హోమం శ్రీ విద్యా శంకరానందస్వామి వారిచే శైవాగమ రీతిలో నిర్వహించారు. శుక్రవారం ఉదయం అష్టోత్తర శతకలశాలతో ముత్తైదువులచే గ్రామోత్సవం, సాయంత్రం శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తామని మురళీకృష్ణ తెలిపారు. భక్తులంతా పాల్గొనాలని ఆయన కోరారు.


ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

పరిహారం పంపిణీలో పక్షపాత ధోరణి తగదు

కుక్కునూరు: నిర్వాసిత ప్రాంతాల్లో ప్రాంతానికో విధంగా పరిహారం అందిస్తూ ప్రభుత్వం పక్షపాత ధోరణితో వ్యవహరించడం సరికాదని సీపీఐ ఎంఎల్‌ మాస్‌లైన్‌ జిల్లా కమిటీ కార్యదర్శి ఎస్కే గౌస్‌ విమర్శించారు. గురువారం సీపీఐ ఎంఎల్‌ మాస్‌లైన్‌ కుక్కునూరు మండల కమిటీ సమావేశం పెంకె వీరబాబు అధ్యక్షతన ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. గౌస్‌ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్‌ ముంపుకు గురవుతున్న అల్లూరి సీతారామరాజు జిల్లాకు ప్రభుత్వం ఆర్‌అండ్‌ఆర్‌ పరిహారం కటాఫ్‌ తేదీని 7 అక్టోబర్‌ 2022గా, ఏలూరు జిల్లాకు కటాఫ్‌ తేదీని 2017కు పరిమితం చేయడం అన్యాయమని అన్నారు. అశాస్త్రీయ కాంటూర్‌ లెక్కలను గోదావరి వరదలు తుడిచేశాయని తెలిపారు. ప్రభుత్వం మండలాన్ని యూనిట్‌గా తీసుకోని పరిహారం అందించాలని డిమాండ్‌ చేశారు. నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతూ ఏప్రిల్‌ 4న వేలేరుపాడులో, ఏప్రిల్‌ 6న కుక్కునూరు తహసీల్దార్‌ కార్యాలయాల వద్ద నిర్వహించే ధర్నాలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మండల పార్టీ కార్యదర్శి కంగాల కల్లయ్య, మచ్చ ప్రశాంత్‌, మచ్చ సుభద్ర, మిరియాల సుజాత, మడకం మంగరాజు, మడివి దేవయ్య, నారేం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాప్టో నూతన కార్యవర్గం ఎన్నిక

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఏలూరు జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక గురువారం ఏలూరులోని ఎస్‌టీయూ భవనంలో నిర్వహించారు. ఎన్నికల అధికారిగా బీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు బి.మనోజ్‌ కుమార్‌ వ్యవహరించారు. ఫ్యాప్టో నూతన చైర్మన్‌గా ఏపీటీఎఫ్‌ 1938 ఏలూరు జిల్లా అధ్యక్షుడు జి.మోహన రావు, సెక్రటరీ జనరల్‌గా డీటీఎఫ్‌ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దుకూరి ఆదినారాయణ ఎన్నికయ్యారు. కమిటీ కో చైర్మన్‌–1, 3లుగా జి.వెంకటేశ్వరరావు, జి.ప్రకాష్‌రావు, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్‌గా ఆర్‌ రవికుమార్‌, ఎం శామ్యూల్‌, బి.రెడ్డిదొర, కార్యదర్శిగా సీహెచ్‌ శివరామ్‌, కోశాధికారిగా ఎస్‌డీ జిలానీ ఎన్నికయ్యారు. ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తామని, ఫ్యాప్టో నాయకులను కలుపుకుని హక్కుల సాధన కోసం ఉద్యమిస్తామని మోహనరావు, ఆదినారాయణలు తెలిపారు. సీపీఎస్‌ రద్దు కోసం, ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిల కోసం ఆందోళనలు చేస్తామన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలని, పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని, అప్పటి వరకు మధ్యంతర భృతిని విడుదల చేయాలని డిమాండ్‌ చేశారు.

చర్చి గోడ కూల్చివేత

ద్వారకాతిరుమల: మండలంలోని దొరసానిపాడులో గురువారం ఒక వ్యక్తి చర్చి గోడను కూల్చివేయడం వివాదాస్పదమైంది. గోడను కూల్చివేసిన అల్లాడ రాజేష్‌పై చర్యలు తీసుకోవాలని క్రైస్తవులు స్థానిక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 2008లో గ్రామంలో తమ సొంత స్థలంలో ఏసు ప్రార్థనా మందిరాన్ని నిర్మించినట్టు సంఘ సభ్యులు తెలిపారు. 2017లో ఆ మందిరానికి చుట్టూ సరిహద్దు దారుడైన అల్లాడ రాజేష్‌ సమక్షంలో ప్రహరీ నిర్మించామని పేర్కొన్నారు. ఇప్పుడు రాజేష్‌ తన స్థలంలో గోడను నిర్మించామంటూ గురువారం జేసీబీతో కూలగొట్టించాడని తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో సంఘ సభ్యులు ఉన్నారు.

ప్రశాంతంగా పంచాయతీ ఉప సర్పంచ్‌ ఎన్నికలు

చింతలపూడి : మండలంలోని రేచర్ల ఉప సర్పంచ్‌గా వైఎస్సార్‌ సీపీ బలపరిచిన గాజుల వెంకట ముత్యాలరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం రేచర్ల పంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్‌ ఎన్నికకు వార్డు సభ్యులు అందరూ హాజరయ్యారు. వెంకట ముత్యాలరావు పేరును ఆర్‌ సుబ్బారావు ప్రతిపాదించగా బాలకృష్ణ బలపరిచారు. వార్డు సభ్యులు ఏకగ్రీవంగా వెంకట ముత్యాలరావును ఉప సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఎన్నికల అధికారి, ఈవోపీఆర్డీ కె.త్న కుమార్‌ సర్పంచ్‌ కె.శివరామకృష్ణ సమక్షంలో ఉపసర్పంచ్‌ ముత్యాలరావుకు ధ్రువీకరణ పత్రం అందజేశారు. బుధవారం నుంచి రేచర్ల ఉప సర్పంచ్‌ పదవిని దక్కించుకోవడానికి కూటమి నాయకులు వార్డు సభ్యులను ప్రలోభ పెట్టే ప్రయత్నాలు చేసినా చివరికి వైఎస్సార్‌ సీపీ బలపరిచిన అభ్యర్థే గెలుపొందారు. ముత్యాలరావును సర్పంచ్‌, వార్డు సభ్యులు, వైఎస్సార్‌ సీపీ నాయకులు అభినందించారు. ముత్యాలరావును శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ బి.రాంబాబు నాయక్‌, సర్పంచ్‌ కె.శివరామకృష్ణ, సీనియర్‌ నాయకులు తుమ్మూరి వెంకట్రాంరెడ్డి, వెంకట ముత్యాలు రావు, శివరామకృష్ణ, గోపాలకృష్ణ, ఉమా, అడపా అప్పయ్య, రామకృష్ణ, సూరిబాబు, బాలకష్ణ, వెంకట, సత్యనారాయణ, వినుకొండ సూరిబాబు తదితరులు ఉన్నారు.


చింతలపూడి : రేచర్ల ఉప సర్పంచ్‌ ముత్యాలరావును సత్కరిస్తున్న దృశ్యం


కొయ్యలగూడెం : అచ్చుతాపురం ఉప సర్పంచ్‌ ధనలక్ష్మిని అభినందిస్తున్న దృశ్యం

అచ్చుతాపురం ఉపసర్పంచ్‌గా ధనలక్ష్మి
కొయ్యలగూడెం: అచ్చుతాపురం ఉప సర్పంచ్‌గా మద్దిపాటి ధనలక్ష్మి ఎన్నికయ్యారు. గురువారం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పది మంది వార్డు సభ్యులకు తొమ్మిది మంది ధనలక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని ఎంపీడీఓ కె.కిరణ్‌కుమార్‌ సర్పంచ్‌ మద్దిపాటి నాగమణి, ఎంపీటీసీ మందపాటి కుమారితో కలిసి ధనలక్ష్మికి అందజేశారు. ఎన్నికల పరిశీలకులుగా ఈఓపీఆర్‌డీ జి.సతీష్‌ వ్యవహరించారు. అచ్యుతాపురం ఉపసర్పంచ్‌ ఎన్నికపై తీవ్ర ఉత్కంఠత రేగింది. రెవెన్యూ, పోలీస్‌ అధికారుల మోహరింపుతో ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. మద్దిపాటి ధనలక్ష్మి గత పంచాయతీ సార్వత్రిక ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ మద్దతుతో వార్డు సభ్యురాలుగా గెలిచారు.

● ఆత్మీయ కలయిక


చింతలపూడి : తాడేపల్లి క్యాంప్‌ కార్యాలయంలో వైఎస్సార్‌ సీపీ అధ్యక్షులు వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డిని చింతలపూడి నాయకులు సీహెచ్‌ జ్ఞానారెడ్డి, సొంగా సందీప్‌, కె.చందీప్రియ గురువారం కలిసిన దృశ్యమిది.


కామవరపుకోట: పార్టీ అధ్యక్షులు జగన్‌మోహన్‌ రెడ్డిని ఆరుమళ్ల ధర్మారావు (ధర్మ, పాతూరు), అన్నపనేని రాజశేఖర్‌ (రామన్నపాలెం), ఆలపాటి బాలకృష్ణ (తడికలపూడి) కలిశారు.


కొయ్యలగూడెం: వైఎస్సార్‌ సీపీ అధినేత జగన్‌ను ఎంపీపీ గంజిమాల రామారావు గురువారం పార్టీ క్యాంపు కార్యాలయంలో కలిశారు.

మాజీ హోం మంత్రి వనిత పరామర్శలు

ద్వారకాతిరుమల: వైఎస్సార్‌ సీపీ స్థానిక నేత ఇమ్మడి నాగు తండ్రి నారాయణరావు గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. నారాయణరావు మృతదేహాన్ని మాజీ హోం మంత్రి, వైఎస్సార్‌ సీపీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి తానేటి వనిత సందర్శించి, పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాగు కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం గ్రామంలో ఇటీవల మృతి చెందిన పార్టీ కార్యకర్త చిలుకూరి వెంకన్నబాబు కుటుంబాన్ని వనిత పరామర్శించారు. వెంకన్నబాబు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆమె వెంట పార్టీ మండల కన్వీనర్‌ ప్రతాపనేని వాసు, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్‌, బొండాడ వెంకన్నబాబు, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, కొల్లి సుబ్బారావు, అచ్యుత ఏసుబాబు, ఉక్కుర్తి వెంకట్రావు, చిలుకూరి చంద్రం, రుద్ర శివాజీ, చెన్నూరి రామకృష్ణ, గుర్రాల లక్ష్మణ్‌, వామిశెట్టి పరమేశ్వరరావు, పావని తదితరులున్నారు.

●వెంకటకృష్ణాపురంలో ఇటీవల పార్టీ కార్యకర్త తానికొండ రాము తల్లి రోజ్‌మేరి మృతి చెందడంతో, ఆ కుటుంబాన్ని వనిత పరామర్శించారు. ఆమె వెంట పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఘంటా విగ్నేశ్వరరావు, వైస్‌ ఎంపీపీ యలమర్తి దుర్గాదేవి, యలమర్తి భాస్కర చౌదరి, సర్నాల శ్రీరాములు, గెడ్డం సారధి, బుసనబోయిన నాగరాజు, గెడ్డం నాగరాజు, తోట సుందరరావు, బొడ్డు రాంబాబు, కె.నాగరాజు, ఎ.సుబ్రహ్మణ్యం తదితరులున్నారు. మలసానికుంటలో ఇటీవల పార్టీ కార్యకర్త రాము తల్లి రామలక్ష్మి మృతి చెందగా, ఆ కుటుంబాన్ని వనిత పరామర్శించారు. ఆమె వెంట తాండ్ర రాజేష్‌, కొండేపూడి నాగేశ్వరరావు, గోపి, చైతన్య, కొండేపూడి సతీష్‌ తదితరులున్నారు.


నారాయణరావు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి వనిత

పాస్టర్‌ ప్రవీణ్‌ మృతిపై విచారణకు డిమాండ్‌

టి.నరసాపురం: పాస్టర్‌ ప్రవీణ్‌ పగడాల మృతి పట్ల సమగ్ర దర్యాప్తు చేయాలని, ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని మండల ఫైర్‌ ప్రెయర్‌ టీం అధ్యక్షుడు జి.జ్ఞాన్‌రాజు, గౌరవ అధ్యక్షులు కె.నిరీక్షణరావు, సీహెచ్‌ హోషేయలు డిమాండ్‌ చేశారు. మండలంలోని మర్రిగూడెంలో గురువారం ప్రవీణ్‌ పగడాల మృతికి న్యాయం చేయాలని కోరుతూ పాస్టర్లు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు. ప్రవీణ్‌ పగడాల మృతి వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని, ఆయనది ముమ్మాటికీ హత్యేనని ఆరోపించారు. కార్యక్రమంలో ఫైర్‌ టీం కార్యదర్శి వై.పాల్‌ చిన్నారావు, టి.ప్రసన్నకుమార్‌, జకరయ్య, చార్లెస్‌, జోయల్‌, జోషప్‌, తీతు, దానియేలు తదితరులు పాల్గొన్నారు.


టి.నరసాపురం : మర్రిగూడెంలో ర్యాలీ


చింతలపూడి : నిరసన వ్యక్తం చేస్తున్న పాస్టర్లు

చింతలపూడిలో పాస్టర్ల నిరసన
చింతలపూడి : పాస్టర్‌ ప్రవీణ్‌ పగడాల మృతిపై సమగ్ర దర్యాప్తు చేసి, నిజా నిజాలు తేల్చి దోషులను కఠినంగా శిక్షించాలని చింతలపూడి మండల పాస్టర్లు డిమాండ్‌ చేశారు. గురువారం స్థానిక బోస్‌ బొమ్మ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. పాస్టర్లు సువర్ణ రాజు, జాషువా, దయాకర్‌, స్పెయిన్‌ తదితరులు పాల్గొన్నారు.

అంజలి కుటుంబానికి న్యాయం చేయాలి

బుట్టాయగూడెం: ట్రైనీ డాక్టర్‌ ఆత్మహత్యాయత్నానికి కారణమైన దోషిని కఠినంగా శిక్షించాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో స్థానిక విద్యారోహిణి స్కూల్‌ నుంచి నెహ్రూ సెంటర్‌ వరకు విద్యార్థులు భారీ ర్యాలీ, అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నియోజకవర్గ కన్వీనర్‌ కొండేపాటి రామకృష్ణ మాట్లాడుతూ రాజమండ్రిలోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో ట్రైనీ డాక్టర్‌గా పనిచేస్తున్న అంజలి ఆత్మహత్యాయత్నానికి కారణమైన దోషిని కఠినంగా శిక్షించాలన్నారు. అంజలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్‌ చేశారు. పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులడు బి.వినోద్‌ మాట్లాడుతూ జీలుగుమిల్లి మండలం రౌతుగూడెంకు చెందిన నల్లపు దుర్గారావు, అనంతలక్ష్మి దంపతుల కుమార్తె అంజలి రాజమండ్రి ఫార్మసీ, ఫార్మడీ కళాశాలలో ఫైనల్‌ ఇయర్‌ చదువుతూ కిమ్స్‌ ఆస్పత్రిలో ట్రైనీ డాక్టర్‌గా పనిచేస్తుందని చెప్పారు. అంజలి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.సుబ్రహ్మణ్యం, వై.రాజు, పీడీఎస్‌యూ నాయకులు సీహెచ్‌ దుర్గాప్రసాద్‌, ఎం సలోని, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంవైపు మొగ్గు చూపాలి

టి.నరసాపురం: ఎరువులు, పురుగు మందులు తగ్గించి, ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని వ్యవసాయశాఖ ఏడీఏ నాగకుమార్‌ రైతులకు సూచించారు. గురువారం టి.నరసాపురంలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రబీ సీజన్‌లో వరిసాగు తగ్గిందన్నారు. దాళ్వాలో వచ్చే తెగుళ్లపై అవగాహన పెంచుకుని ప్రకృతి వ్యవసాయంలో లభించే కషాయాలను వినియోగించాలని సూచించారు. రైతులు ఇండిగ్యాప్‌ సర్టిఫికేషన్‌ పొందాలని, దీనివల్ల మార్కెట్‌ రేట్‌ కన్నా ఎక్కువ ధరకు పంటను అమ్ముకోవచ్చని తెలిపారు. పొలంబడి రైతులకు ఈ సదుపాయం ఉందన్నారు. ఫార్మర్‌ రిజిస్ట్రేషన్‌ మండలంలో ఇప్పటి వరకు 9334 మంది చేయించుకున్నారని, మిగిలిన రైతులు కూడా వెంటనే నమోదు కావాలని సూచించారు. కార్యక్రమంలో ఏఓ బి.సుమలత, వీఏఏ కె.నరేంద్ర, వీహెచ్‌ఏ జి.అనూష, రైతులు దానం సామ్యేల్‌, దూబా కుటుంబరావు, కొరివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.